- ఘనంగా వినాయకుడి నిమజ్జనం మహోత్సవం
- గంగమ్మ ఒడికి తరలిన వినాయకులు..
- కనుల పండువగా శోభాయాత్రలు
- పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు



జడ్చర్ల పద్మావతి కాలనీ ఫేజ్1 శోభాయాత్ర


# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




# బొజ్జ గణపయ్యా.. మళ్లీ రావయ్యా..



**మహబూబ్‌నగర్ బ్యూరో,జడ్చర్ల, సెప్టెంబరు5,ప్రభాతవార్త:** జై బోలో గణేష్ మహరాజ్ కీ జై..గణపతి బప్పా మోరియా, అనే నినాదాలతో పట్టణాలు, పల్లెలు హోరెత్తాయి. కనులపండువగా శుక్రవారం నిమజ్జనం కొనసాగింది. భక్తుల జయజయ ధ్వానాల మధ్య గణనాథుడు గంగా ప్రవేశం చేశాడు. చిన్నా, పెద్దా సంతోషంతో చిందులేశారు. బ్యాండ్ మోతలు, డప్పుల చప్పుళ్లు, డీజే పాటలతో కోలాహలం ఏర్పడింది. భక్తులతో పాలమూరు జనసంద్రంగా మారింది. జిల్లా కేంద్రాలు, పట్టణ కేంద్రాలు, మినీ ట్యాంక్ బండ్లు, ప్రధాన రహదారులన్నీ కిటకిటలాడాయి. గణేశుడి శోభాయత్రలు శోభాయమానంగా సాగాయి. ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, వీధులు, కాలనీలలో కొలువుదీరిన గణనాథులను తరలించడానికి ద్విచక్రవాహనాలు, కార్లు, భారీ ట్రక్కులు, టాప్ జీపులు, డీసీఎంలు ప్రత్యేక ఆకర్షణతో తీర్చిదిద్దారు. వినాయకుడి నిమజ్జనానికి పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తు చేసింది. నిమజ్జనం చేసే చెరువుల వద్ద భద్రతా ఏర్పాట్లను మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి పర్యవేక్షించారు. ఎంపీ డీ అరుణ మహబూబ్‌నగర్, జడ్చర్లలో శోభాయాత్రల్లో పాల్గొని గణనాథులను దర్శించుకున్నారు. మహబూబ్‌నగర్‌లో శోభాయాత్రలో కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకీ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### బహుమతులు ప్రదానం చేసిన పేట ఎస్పీ

**ఉట్కూర్ సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఉట్కూర్ పట్టణంలో శుక్రవారం వినాయక నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొత్తం 22 వినాయక మండపాలను ఏర్పాటు చేసి భక్తులు తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరిపారు. గురువారం రాత్రి వినాయక శోభాయాత్రను నిర్వహించగా, యువతి-యువకులు భజనలు, కోలాటాలు, నృత్యాలతో ఉత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండపాల పోటీలో విజేతలకు నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్ బహుమతులు ప్రధానం చేశారు. శివాజీ నగర్ మండపానికి మొదటి బహుమతి, శ్రీరాం నగర్ మండపానికి ద్వితీయ బహుమతి లభించాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఉత్సవ సమితి అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్, ప్రధాన కార్యదర్శి గరిడి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, సూర్య ప్రకాష్ రెడ్డి, ఎంగలి రాములు, భరత్, వడ్ల మోనప్ప, భీమ్ రాజ్, వెంకట్ నారాయణ, జగన్నాథరావు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ



మహబూబ్‌నగర్‌లో క్లాక్‌టవర్ వద్ద కళాకారుల నృత్యాలు





బహుమతులు అందజేస్తున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

# అభివృద్ధికి విద్య మూలస్తంభం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి - వాగ్దేవిలో ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు5,ప్రభాతవార్త:** ఏ దేశంలోనైనా అభివృద్ధికి విద్య మూలస్తంభం, దేశ పురోగతిని నడిపించే పౌరులను రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాటాడారు. ప్రపంచవ్యాప్తంగా పోటీ పడటానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో వ్యక్తులను శక్తివంతం చేయడానికి ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషిస్తారు అని ఆయన చెప్పారు. విద్యార్థులను మార్గదర్శకత్వం చేయడం,వారి సామర్థ్యాన్ని గుర్తించడం, వారిపై నమ్మకం ఉంచడం, వారికి అవగాహన కల్పించడం, వారిని ప్రోత్సహించడం, వారికి బోధించడం మరియు తద్వారా రేపటి నాయకులను రూపొందించడం ద్వారా దేశ భవిష్యత్తునుఉపాధ్యాయులు రూపొందిస్తారని ఆయన చెప్పారు. సమాజంలో గురువు ప్రాముఖ్యత ను ఒకే ఒక కోట్‌లో సంగ్రహించవచ్చు..మంచి గురువు కొవ్వొత్తి లాంటివాడు,అది ఇతరులకు మార్గాన్ని వెలిగించడానికి తనను తాను వినియోగించుకుంటుంది" అని చెప్పారు. పాఠశాలలు మరియు విశ్వ విద్యాలయాలలో ఉపాధ్యాయులు అందించే విద్య మరియు మార్గదర్శకత్వం విద్యార్థులను వైద్యులుగా, న్యాయ వాదులుగా, చార్టర్డ్ అకౌంటెంట్లు మరియు ఇంజనీర్లుగా,రాజకీయ నాయకులుగా వివిధ కెరీర్ మార్గాల్లో రాణించడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. అంతకుముందు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి, పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు శ్యాం బాబు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రాషెద్ ఖాన్, సిఎంఒ సుధాకర్ రెడ్డి, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వయోవృద్ధుల కోసం టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



కలెక్టర్ ఆదర్శ్ సురభి (ఫైల్)

**వనపర్తి, సెప్టెంబరు5 ప్రభాతవార్త:** తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో తమ పిల్లలు పట్టించు కోకుండా వదిలేస్తే అలాంటి వారికి వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం 2007 ద్వారా న్యాయం పొందటానికి ఆర్డీఓ వద్ద ట్రిబ్యునల్ కేసులు పెట్టి న్యాయం పొందవచ్చు. ఒకవేళ ఆర్డీఓ దగ్గర న్యాయం దొరకని పక్షంలో లేదా నిరక్ష్యాన్లికి గురి అయిన పక్షములో జిల్లా కలెక్టర్ వద్ద అప్పిల్ చేసుకోవచ్చు.ఆర్డీఓ వద్ద ట్రిబ్యునల్ కేసు పెట్టాలన్న, లేదా కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకో వాలనుకున్న కార్యాలయాల చుట్టు తిరగకుండా ప్రభుత్వం టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్ (TSCMMS)ను తీసుకువచ్చిందనీ ఈ పోర్టల్‌ను జిల్లాలోని వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దగ్గర ఉన్న ట్రిబ్యునల్ కేసులు, జిల్లా కలెక్టర్ దగ్గర ఉన్న అప్పిలేటు కేసుయొక్క వివరాలు పెండెన్సీ ఉత్తర్వుల వివరాలను టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్‌లో నిక్షిప్తం అయి ఉంటాయన్నారు. వయోవృద్ధులు తమ మెయింటెనెన్స్‌కు సంబంధించిన కేసును ఆన్లైన్ పోర్టల్ లేదా మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా వయోవృద్ధు లు తమ కేసులకు సంబంధించిన వివరాలను పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు.అందువల్ల జిల్లాలోని వయోవృద్ధులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# జడ్చర్ల మార్కెట్‌లో ఆటోమేటిక్ గ్రీన్ డ్రయ్యర్ మిషన్ ఏర్పాటు

- వడ్లు ఆరబెట్టడానికి రైతులకు ఉపయోగం
- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

**జడ్చర్ల, సెప్టెంబరు5,ప్రభాతవార్త:** రైతు బాగుంటేనే అందరూ బాగుంటారని ముందు చూపుతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశం మేరకు బాదేపల్లి జాతీయ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఆటోమేటిక్ గ్రీన్ డ్రయ్యర్ మిషిన్ ట్రయల్ రన్ చేశారు. ఈ ఆటోమేటిక్ గ్రీన్ డ్రయర్ మిషిన్‌తో మార్కెట్ కు తీసుకొచ్చిన వడ్లు తడిగా ఉంటే అలాంటి వడ్లకు రేట్ రాక రైతులు వడ్లను తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. కష్టపడి పండించిన పంట తక్కువ రేటుకి అమ్ముకోకుండా రైతులు తెచ్చిన ధాన్యం ఆరబెట్టడానికి గ్రీన్ డ్రైయ్యర్ మిషను ఉపయోగపడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ మిషన్ ద్వారా తడిగా ఉన్న పంటను అరగంటలో ఆరబెట్టి తడిగా లేకుండా చేసి మంచి మ్యాచర్ వచ్చి మంచి రేట్ ధర రావడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈమేరకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి రైతుల తరఫున నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ఖాజా పాషా, సునీల్, ఖరీదు దార్లు రైతులుపాల్గొన్నారు.



ఆటోమేటిక్ గ్రీన్ డ్రయ్యర్ మిషన్ ఏర్పాటు చేస్తున్న నాయకులు, అధికారులు

# ఉపాధ్యాయుడు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పి

● నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కలెక్టర్

**నారాయణ పేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అంకిత భావంతో బోధనలో ప్రతిభ కనబరిచిన 51 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు వారు కేవలం విద్యార్థులకు మాత్రమే కాక తోటి ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలవాలి అన్నారు. ఆమె ఇంకా పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన స్థానం ఎఫ్ఎల్ ఎన్ అమలులో జాతీయ గుర్తింపు ఉపాధ్యాయుల కృషివల్లే సాధ్యమయ్యాయి డిజిటల్ లెర్నింగ్ సృజనాత్మక బోధన పద్ధతులను ఉపాధ్యాయులు మరింతగా అమలు చేయాలి అని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలకు లభించిన గుర్తింపు మాకు మరింత ఉత్సాహం బాధ్యతను పెంచుతోంది అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారివిద్యాసాగర్ సెక్టోరల్ అధికారులు నాగార్జున రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య శెట్టి, సూపరింటెండెంట్ నరసింహ రెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇంటి కల సాకారమైంది

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే



**పెబ్బేరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** గత 10 సంవత్సరాల నుంచి సొంత ఇంటి నిర్మాణం కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని, నాయకులు చుట్టూ అధికారుల చుట్టూ సంవత్సరాల పైబడి తిరిగిన ఫలితం లేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో తమ సొంత ఇంటి కల నెరవేరిందని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన వెంకటమ్మ, నీలమ్మల ఎంఎల్ఏ మేఘారెడ్డి కాసేపు ముచ్చటించారు.తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు ఎమ్మెలేకి కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామానికి చెందిన గొల్ల విష్ణు గతవారం రోజుల క్రితం మృతి చెందారు. ఈ క్రమంలో శుక్రవారం గ్రామానికి వెళ్లిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.విష్ణు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.గత కొన్ని రోజులుగా కాలేయ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటు మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్, రంజిత్‌కుమార్, రామన్‌గౌడ్, రణధీర్‌రెడ్డి, భాను ప్రకాష్, దయాకర్‌రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రాము నాయుడు, రంగన్న నాయుడు, వినయ్ కుమార్, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

- ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- 280పోలీసులతో భద్రతా చర్యలు
- అధికారులకు ఆదేశాలు,సూచనలు చేసిన ఎస్పీ జానకీ



సూచనలు చేస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు5,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలో గణపతి నిమజ్జనోత్సవం శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి జిల్లా పోలీస్ కమాతు మైదానంలో పోలీస్ అధికారులతో సిబ్బందితో బ్రీఫింగ్ సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. పట్టణవ్యాప్తంగా 280 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీటీవీ కెమెరాలు ద్వారా నిమజ్జన ప్రదేశాల పరిస్థితులను పర్యవేక్షిస్తారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్స్, రూఫ్ టాప్ బందోబస్తు, పెట్రోలింగ్, స్ట్రైకింగ్ ఫోర్స్‌ను అమలు చేశారు. మఫ్టీ పోలీస్ బృందాలు 20 మంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిను నియమించి అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టారు.డీజేలకు, లేజర్ లైట్లకు, పేపర్ సెల్ యంత్రాలకు అనుమతి లేదని ప్రజలకు స్పష్టంగా తెలిపారు.ప్రజలతో సహనంగా, ప్రశాంతంగా వ్యవహరించాలనే సూచనలు పోలీసు సిబ్బందికి ఇచ్చారు. అలాగే, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలు సౌకర్యంగా ప్రయాణించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ మళ్లింపులు సక్రమంగా అమలు చేస్తారు. నిమజ్జన ప్రదేశాలకు వచ్చే వాహనాలను క్రమబద్ధంగా నిలిపివేయడానికి ప్రత్యేక సిబ్బందిని నియమించారు. చివరి గణపతినిమజ్జనం పూర్తయ్యేంత వరకు -మిగతా4లో..

# ఘోర రోడ్డు ప్రమాదం

- గణేష్ నిమజ్జనం చేసి తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్‌ను ఢీకొన్న డీసీఎం
- ఇద్దరు మృతి, మరో ఇద్దరి పరిస్థితి విషమం



మృతి చెందిన సాయి, శంకర్ (ఫైల్)

**పెబ్బేరు, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల రంగాపురం గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం 01:30 గం.ల సమయంలో సుచి రెస్టారెంట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ వైపు వెళుతున్న రోడ్డుపై వనపర్తి మండలం నాచనల్లి, గ్రామానికి చెందిన 12 మంది యువకులు బీచుపల్లి దగ్గర గణేష్ నిమజ్జనం ముగించుకొని తిరిగి వారి గ్రామానికి ట్రాక్టర్‌లో వెళ్తున్నారు. ఈ క్రమంలో రంగాపురం దాటిన తర్వాత సుచి రెస్టారెంట్ దగ్గర వెనకాల నుంచి వస్తున్న ఒక డీసీఎం ఎపి 39 ఎక్స్ 1678 నెంబర్ ట్రాక్టర్‌ను వెనుకల నుంచి ఢీకొట్టింది. డీసీఎం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనకాల నుంచి ఢీ కొట్టడం వల్ల ట్రాక్టర్ ఇంజన్ మీద కూర్చున్నటువంటి 5గురిలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వారు సాయి (25), శంకర్ (28)గా గుర్తించారు. మృతుల వివరాలు గ్రామనికి చెందిన సాయి తండ్రి పేరు శీను వృత్తి కూలి పని చేస్తుంటాడు. రెండవ వ్యక్తి శంకర్ తండ్రి గోవిందు పూర్తి కూలి పని నివాసం నాచనల్లి గ్రామం. మరో ఇద్దరు వ్యక్తులు అబ్దుల్లా (20), విష్ణు (24) తీవ్ర గాయాలయ్యాయి. ట్రాలీలో ఉన్నటువంటి మిగతా ఏడుగురు క్షేమంగా బయటపడ్డారు. ప్రస్తుతం డీసీఎం డ్రైవర్ పారిపోయినట్లు సమాచారం. మృతులను,గాయపడిన వారిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తరలించామని తెలియజేశారు. పెబ్బేరు ఎస్సై యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ గణపతి నిర్వాహకులు సాయంత్రం వరకు నిమజ్జనాన్ని పూర్తి చేయాలని రాత్రివేళల్లో చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే నిమజ్జనం చేసే టక్టర్లకు వెనకాల స్టిక్కర్స్ అతికించాలని నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.


### 40వేల పట్టభద్రులు..

- ఫార్మసీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీలో 100ప్లేస్‌మెంట్లు
- రూ.15కోట్ల విలువైన పరిశోధనలు
- పీయూకు ప్రత్యేక గుర్తింపు
- సీఎం రేవంత్‌రెడ్డికి వివరించిన పీయూ బృందం

4

### నేడు పాలమూరుకు మంత్రి పొంగులేటి

- వనపర్తి, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పర్యటన
- ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు..

3



డా. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

## ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలు : ఎంఈఓ అనిల్ గౌడ్

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మక్తల్ ఆవరణలోని డా. సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికిపూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అనిల్‌గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు విద్యార్థుల జీవితాన్ని మలిచే శిల్పి మాత్రమే కాదు, ఈ దేశ నవ సమాజ నిర్మాణానికి మూల స్తంభం లాంటివాడు అని విద్యార్థు ల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి సమాజానికిఉపయోగపడే వ్యక్తిగా తీర్చి దిద్దుతాడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సి రెడ్డి, గోపాల్ రెడ్డి, రవీందర్, నర్సింహా, చంద్రశేఖర్, రాముగౌడ్, బాలరాజు ,రామాంజనేయులు, రాజ ఆంజనే యులు, అనిల్ రెడ్డి రవీందర్ రెడ్డి, సురేష్, రామ్ కిరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**అలంపూర్ సెప్టెంబర్5, ప్రభాతవార్త:** స్థానిక అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా ఉపా ధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ప్రార్థనా గీతంతో ప్రారంభ మైంది. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు పూల మాలబొకెలతో శుభాకాంక్షలతో ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ వేడుకలో భాగంగా ఉపాధ్యాయులు వివిధ నాటికలు, డైలాగ్‌లు అద్భుతంగా ప్రదర్శించారు. ఉపాధ్యాయులు సంస్కృతిని ప్రతిబింబించేలా ఆహ్లాదకరమైన నృత్యాలు ప్రదర్శించారు.పాఠశాల ప్రిన్సిపల్ పి.నాగలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి ఉపాధ్యాయులు సమాజశిల్పులు,వారి మార్గదర్శకత్వంయువతకు విజ్ఞానాన్ని అందించడమే కాకుండా సమాజంలో సత్ప్రవర్తనను పెంపొందిస్తుంది. అని వారు అభిప్రాయపడ్డారు.ఉపాధ్యాయుల పాత్ర మరియు వారి సమర్థతపై ఆసక్తికరంగా వివరించారు. అలాగే పాఠశాల డైరెక్టర్ కె.యన్. వి.రవి ప్రకాశ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను, విద్యార్థుల జీవితాలపై వారి ప్రభావాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువులను సన్మానించిన దృశ్యం

**ఆత్మకూర్,సెప్టెంబర్5, ప్రభాతవార్త:** ప్రస్తుత సమాజంలో భావ్యభారత పౌరులను తీర్చిదిద్దేందుకు గాను ఉపాధ్యాయులు సమాజానికి వెలుగు రేఖలుగా కొనసాగుతారని ఆత్మకూర్ శ్రీవాణి పాఠశాల ప్రిన్సిపల్ లతా గంగాధర్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు తొమ్మిది, 10 తరగతి కు చెందిన విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొని ఒకరికొకరు అలింగణం చేసుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా 1962 నుంచి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిరాఘాతంగా కొనసాగించుకుంటున్నామని అందులో భాగంగానే విద్యార్థులు ఉపాధ్యాయులు అంటే అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని మెదళ్ళలో నింపే ఇక బోధకులుగా భావించాలని వారు విజ్ఞప్తి చేశారు అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో విజేతలైన వారికి బహుమతులు అందజేయడమే కాకుండా పలువురిని పాఠశాల యాజమాన్యంఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటుగా విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....



ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**కృష్ణ, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** మనదేశంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అలాగే ఈ సంవత్సరం కూడా మండలంలోని గుడేబల్లూరు గ్రామంలో మార్గదర్శి విద్యాలయంలో (ప్రైవేటు) పాఠశాలలో మాజీ రాష్ట్రపతి ఆచార్య డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన వారు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని,ఎదుటివారికి బోధించడంవల్ల తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని మనసా వాచానమ్మి, ఆచరించిన వ్యక్తి అని ఆయనకొనియాడారు.అనంతరం విద్యార్థులు ఉపన్యాసాలు ఇస్తూ చురుకుగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి నరసింహులు,మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాదరెడ్డి, మాగనూరు మార్గదర్శి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, చైత్ర,రేణుక మహేశ్వరి, స్వాతి,భవాని, నికిత, నవీన్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్, విద్యార్థులు ఉన్నారు.



మండల విద్యాశాఖ అధికారిని సత్కరించిన సరస్వతి పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి. ఉపాధ్యాయ బృందం

**ఇటిక్యాల సెప్టెంబర్ 5, ప్రభాతవార్త;** సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల ఎర్రవల్లి సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శాంతినగర్ లోని శ్రీ రాఘవేంద్ర హై స్కూల్ గద్వాలలోని సంస్కార్ స్కూల్ ఎర్రవల్లి సరస్వతి మెయిన్ క్యాంపస్, సరస్వతి ఏసీ క్యాంపస్ పాఠశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం కలసి ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి అమీర్ పాష డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు జ్ఞానాన్ని పంచితే చిన్నారులు కూడా విజ్ఞానవంతులు అవుతారని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బృందం ముందు నేను మాట్లాడుతున్న ఈ మాటలు ఎక్కడో చెబితేనో ఎక్కడో వింటేనో కాదు కానీ కల్లార చూస్తూ ఇంతటి స్థాయికి వచ్చామంటే విద్యార్థులకు గురువులు అందించిన బోధనే అని ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి శ్రీ సరస్వతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, గద్వాల్ సంస్కార్ స్కూల్ ప్రిన్సిపల్ సంధ్య రెడ్డి, శాంతినగర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ స్వర్ణ, ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధీర్ కుమార్, సరస్వతి మెయిన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ నందిని కేని, వైస్ ప్రిన్సిపాల్ మహిమ శ్రీ ఆయా పాఠశాలల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు పాలమూరుకు మంత్రి పొంగులేటి

- మంగంపల్లి, గద్వాల, మూసాపేటలో పర్యటన
- ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం
- మూసాపేటలో పరిశీలించిన

కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే జిఎంఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మూసాపేట, సెప్టెంబరు 5, ప్రభాత వార్త:** రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శనివారం ఉమ్మడి పాలమూరు జిల్లాలో పర్యటించనున్నారు. వనపర్తి జిల్లా మంగంపల్లి, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం,మహబూబ్‌నగర్‌లోని మూసాపేటలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. అనంతరం బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు.

**పర్యటన వివరాలు..**

- శనివారం ఉదయం 9.30గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో వనపర్తి జిల్లా పెద్దమండడి మండలం మంగంపల్లి చేరుకొని, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొని అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు.

-ఉదయం 11.45గంటలకు జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 2బీహెచ్‌కే హౌసింగ్ కాలనీలో ఇండ్ల ప్రారంభం అనంతరంబహిరంగసభలో పాల్గొంటారు.తదనంతరం లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి వారితో సహపంక్తి భోజనం చేస్తారు.

- మధ్యాహ్నం 2గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేటకు చేరుకుంటారు. ఇండ్ల ప్రారంభోత్సవం అనంతరం, బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3గంటలకు మూసాపేట నుంచి రోడ్డ మార్గంలో రంగారెడ్డి జిల్లా అప్పారెడ్డి పల్లికి బయలుదేరుతారు.



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న కలెక్టర్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి

**మూసాపేటలో ఏర్పాట్లు పరిశీలన..**

మూసాపేట మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం లో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మూసాపేటలో ఇందిరమ్మ గృహ ప్రవేశం చేయనున్న లబ్ధిదారురాలు ఉప్పరిపల్లి ప్రమీల గృహాన్ని,పబ్లిక్ మీటింగ్ ఏర్పాట్లు పరిశీలించారు.గృహ ప్రవేశంపబ్లిక్ మీటింగ్ వద్ద వేదిక,సీటింగ్ అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభావద్ద పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,ఆర్.డి.ఓ నవీన్,గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,తహశీల్దార్ రాజు పాల్గొన్నారు.అనంతరం దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్ల పరిశీలన



సభ ప్రాంగణాన్ని పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

**గద్వాల టౌన్ , సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** నేడు డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రారంభోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చేపట్టాలని అధికారులకు కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు డబుల్ బెడ్ రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శనివారం రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టూరిజం, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు డబుల్ బెడ్ రూమ్ గృహాల ప్రారంభోత్సవానికి రానున్నందున, అధికారులకు కేటాయించిన పనులను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు 687 మందికి మంత్రుల చేతుల మీదుగా పట్టా సర్టిఫికెట్లు, ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు గృహాలు నిర్మించుకునేందుకు రుణాల పంపిణీ, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేయనున్నందున లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులును కార్యక్రమానికి హాజరు కానున్నందున వారందరు కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రోటోకాల్ వ్యవహారాలన్నింటినీ సమర్థవంతంగా రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది గణేష్ నిమజ్జనం తదితర కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నప్పటికి ఉన్న సిబ్బందితో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రోటోకాల్, లా అండ్ ఆర్డర్ కు ఎలాంటి సమస్యలు ఎత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ తో పాటు స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి గృహప్రవేశం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. డబల్ బెడ్ రూమ్ గృహాలలో చేపట్టిన కలరింగ్, ఎలక్ట్రిసిటీ,నీరు,పారిశుధ్య పనులను పరిశీలించారు.పబ్లిక్ మీటింగ్, రోడ్లు, వేదిక, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి,సభా ప్రాంగణం వద్దపారిశుద్ధ్య పనులను వేగవంతంగా పూర్తి చేసి పరిసరాలను సుందరీకరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లాఅదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్డిఓ అలివేలు, మున్సిపల్ కమిషనర్, సంబంధిత శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# క్యాతన్‌పల్లిలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువత

**దామరగిద్ద, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో ముస్లిం మైనారిటీ జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పి. శివకుమార్, బి.రాములు, బి.నారాయణ, టి.హన్మంత్, వివిధ పార్టీల నాయకులు పాల్గొని రక్తదాతలను అభినందించారు. అలాగే విజ్ఞాన దర్శనీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీ హాజరై తలసేమియా పిల్లల కోసం ముస్లిం సోదరులు మమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ఆదర్శవంతమైనటువంటి రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని యువత ఒక దగ్గరికి చేరి కులమతాలకతీతంగా ఈకార్యక్రమం చేపట్టడం మహమ్మద్ ప్రవక్తకు నిజమైన నివాళిఅన్నారు. బి.లాలప్ప, ఈ.రాజు తదితరులు రక్తదనం చేశారు. జామియా మసీద్ కమిటీ నాయకులు షేక్ హసన్, మోయిన్,ఖాజా మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త చూపిన మానవ బాటలో నడుస్తూ పొరుగు వారి బాధను తీర్చడమే గొప్ప దానమని తమ వంతు రక్తదానం చేసి మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రులు అవుతామని అన్ని దానాలలో రక్తదానం కూడా చేయడం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడిన వాళ్ళం అవుతాం గ్రామంలో మేము పెట్టినటువంటి రక్తదాన శిబిరంలో 63 మంది కులమతాలకతీతంగా గ్రామంలో ప్రజలు వివిధ గ్రామాల నుండి వ్యక్తులుగా కూడా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని వారిఅందరికి కూడా కృతజ్ఞతలు తెలియజేశారు ఇక ముందు కూడాసేవా కార్యక్రమాలు మా జామియా మసీదు కమిటీ ద్వారా ఉంటాయని కమిటీ నాయకులు షేక్ హసన్, మోయిన్,ఖాజా అన్నారు. ఈ కార్యక్రమంలో తల సేమియా బ్లడ్ బ్యాంక్ బృందం క్యాతన్‌పల్లి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు జామియా మసీదు కమిటీ సభ్యులు రక్త దాతలు పాల్గొన్నారు.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణం గాంధీ చౌక్ లో గల మహమ్మదీయ మజీదులో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మత పెద్దలు మిలాద్ ఉన్ నబీ ప్రత్యేకతను తెలుపుతూ మహమ్మద్ ప్రవక్త 1500 జయంతినే తో గొప్పగా జరుపుకుంటామని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య వనపర్తి మార్కెట్ డైరెక్టర్ లతీఫ్, ముస్లిం నాయకులు రఫిక్, మన్సూర్, ఇర్ఫాన్, అస్లాం మత పెద్దలు పాల్గొన్నారు.



# హిందూ ముస్లిం భాయి, భాయి

## అన్న నినాదానికి ప్రతీక ఖానాపూర్ గ్రామస్తులు



గణనాథున్ని దర్శించుకుంటున్న ముస్లిం సోదరులు

**రాజాపూర్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** హిందూముస్లిం భాయి, భాయ్ అన్న నినాదానికి ప్రతీక ఖానాపూర్ గ్రామస్తులు అని చెప్పవచ్చు. సాధారణంగా హిందూదేవాలయాలకు ఇతర మతాలకు చెందిన వాళ్లు రావడం చాలా అరుదుగా చూస్తుంటాం. కానీ ఇక్కడ ఏ మతమైనా అంతా ఒక్కటే అని నిరూపిస్తుంటారు. ఆ గ్రామ ప్రజలు. మంచి మనసుతో.. పవిత్రతతో మొక్కుకుంటే ఏ దేవుడైనా పలుకుతాడని వారి నమ్మకం. ఇదే సూత్రాన్ని ఆచరిస్తూ హిందూ దేవుళ్ళను దర్శించుకుంటూ..మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారు ఆ గ్రామ ముస్లీం సోదరులు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో ప్రతిష్టించిన వినాయకుడి వద్ద శుక్రవారం మిలాద్ ఉన్ నభి (మహమ్మద్ ప్రవక్త జన్మదినం) సందర్భంగా గ్రామంలో ఉత్సవాలు జరుపుకున్న ముస్లిం సోదరులు అనంతరం హిందువులతో కలిసి బొజ్జ గణపయ్యను దర్శించుకున్నారు.హిందువులు సైతంముస్లింల పర్వదినాల్లో పాలుపంచుకుంటూ హిందూ ముస్లిం భాయి భాయి అంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నారు.



పవిత్రోత్సవాల్లో పాల్గొన్న భక్తులు

# వట్టెం వెంకన్న ఆలయంలో మహాపూర్ణాహుతి

**బిజినేపల్లి, సెప్టెంబరు5 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో పవిత్రోత్సవాల్లో అభిషేకం, మహా పూర్ణాహుతి, పవిత్ర మాల ప్రధానం నిర్వహించారు. దేవస్థాన స్థానాచార్యులు సముద్రాల శ్రీమన్నాచార్యుల ఆధ్వర్యంలో పండిత బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ మదలర్మేల్ మంగ గోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారికి అభిషేక కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీవెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాల్లో భాగంగా పవిత్ర మాలప్రధాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక సభ్యులు సండడి ప్రతాపరెడ్డి, ఆలయఅభివృద్ధికమిటీ చైర్మన్ అనంత నర్సింహారెడ్డి, చంద్రారెడ్డి ,సండడి రామచంద్రారెడ్డి, సండడి సురేందర్ రెడ్డి, దేవేందర్‌రెడ్డి, పవిత్రోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటో ట్రెండ్ ఎక్స్‌పో పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ఫోటో ట్రెండ్ ఎక్స్‌పోస్టర్‌ను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం అప్పంపల్లి గ్రామంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తెలంగా ణ రాష్ట్ర అసోసియేషన్ ఫోటో టెక్ అండ్ ఎడిట్ పాయింట్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫోటో ట్రెండు ఎక్స్‌పో కార్యక్రమాలను వివరించారు. ఈ నెల 19,20,21 తేదీలలో జరగబోయే ఫోటో ట్రెండ్ ఎక్స్‌పో కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్‌ను ఆహ్వానించినట్లు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బాలచందర్, జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ఎం.సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు బాలగోపి, ఆంజనేయులు ,మండల అధ్యక్షులు పీటర్, ఉపాధ్యక్షులు రఘు ,ప్రధానకార్యదర్శి విద్యాసాగర్, కోశాధికారి శరత్ కుమార్ తోపాటు ఫోటోగ్రాఫర్స్ జాన్ కుమార్,నరసింహారాజు,అబ్దుల్ ఖాదర్, చిరంజీవి, శ్రీనివాసులు,ఉంద్యాల బాలుఅంబాజీ, విక్రమ్,వజ్రం మురళి మధు ఆసిఫ్, రాజశేఖర్, ప్రవీణ్, ఇసాక్, కృష్ణ, రఫీక్, కుమార్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**లింగాల, సెప్టెంబరు5 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మండలధ్యక్షులు గువ్వని నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గువ్వని నవీన్ మాట్లాడుతూ సామాన్య ప్రజలపై జీఎస్టీ భారాన్ని తగ్గించడంపై లింగాల మండల కేంద్రంలో భాజపా శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. దేశంలోని అనేక వర్గాల పేద ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరలకు అందించాలనే లక్ష్యంతో జీఎస్టీ తగ్గించి భారత దేశ చరిత్రలో అతి పెద్ద పన్ను సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు లింగాల మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ పసునూరి విష్ణు చారి, ఇల్లెందుల శ్రీనివాసులు, బీజేవైఎం సాయిసాగర్, హేమంత్, విలన్ శంకర్, శ్రీరాములు, కిషోర్ పాల్గొన్నారు.

# రఘువర్మగౌడ్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



గురువులను సన్మానించిన దృశ్యం

**నర్వ, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** నర్వ మండలం పాతర్చేడ్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కె.రఘువర్మ గౌడ్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుకు ఎంపికయ్యారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా రఘువర్మగౌడ్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు యం. మల్లేష్, సూరంవెంకటేష్, వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పూర్వపు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న మధుసూదన్‌రెడ్డి




అవార్డు అందుకుంటున్న మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు5,ప్రభాతవార్త:** హైదరాబాదు శిల్పారామంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ టీచర్ అవార్డు యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డిమధుసూదన్ రెడ్డి అందుకున్నారు. ఈ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ వైస్ ఛాన్సలర్ పాలమూరు విశ్వవిద్యాలయం, రిజిస్ట్రార్ పి రమేష్ బాబు పాలమూరు విశ్వవిద్యాలయం హాజరై డాక్టర్ బి మధుసూదన్ రెడ్డిని అభినందించారు. డాక్టర్ డిమధుసూదన్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు రావడంతో పాలమూరు విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న బోధన బోధ నేతల సిబ్బంది, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**నర్వ, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయని నిధి చెక్కును శుక్రవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అనుమతితో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ బాధితుల కుటుంబానికి అందజేశారు.నర్వ మండలం పాతర్చేడు గ్రామానికి చెందిన కిష్టమ్మ,నాగిరెడ్డిపల్లి గ్రామ బోయ అనిత, జంగంరెడ్డిపల్లి గ్రామ బాలు నాయక్, బుడ్డగాని తాండ గ్రామ బాణావత్ కేశలమ్మలు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్సలు పొందారు.తర్వాత ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా చెక్కులను బాధితులకు మండల అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, ఎం.రవీందర్ రెడ్డి, శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, మహేష్‌గౌడ్, నర్సింహా పాల్గొన్నారు.



సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న దృశ్యం





ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వినాయకుడికి నిమజ్జన ఉత్సవాలు వైభవంగా సాగాయి. శోభాయాత్ర కనుల పండువగా నిర్వహించారు. మహిళల నృత్యాలు, కోలాటాలతో ప్రధాన రహదారులన్నీ సందడిగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# గంగమ్మ ఒడికి గణనాథులు



### కోలాటాలు..భజనలు..

**పెబ్బేరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఘనంగా గణేష్ నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల కోలాటం, భజన బృందం బొడ్డెమ్మలు, నిర్వహించుకుంటూ హిందూ ధర్మ సాంప్రదాయ పద్ధతిలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, యువకులు, భక్త ఆంజనేయస్వామి, ఆలయ కమిటీ పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### ఆకట్టుకున్న ఆకృతులు..

**దామరగిద్ద, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** దామరగిద్ద మండలం కేంద్రంలోని తొమ్మిది రోజులు పూజలు అందుకున్న వినాయకులకు ఘనంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యువజన సంఘాలు ఏర్పాటుచేసిన డెకరేషన్లు ఆకట్టుకున్నాయి. కొన్ని రోజులుగా పరిహారం పెంపు కోసం భూ నిర్వాసితులు చేస్తున్న నిరసనలకు మద్దతుగా డా. బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డెకరేషన్ చేశారు. బకాసురుని వధించిన భీముడు అనే డెకరేషన్ ఈదేశ్వర్ నగర్ యూత్ చేయడం జరిగింది. కురుక్షేత్ర మహాసంగ్రామంలో అస్త్రం పట్టనని మాట ఇచ్చిన శ్రీకృష్ణుడు మాట తప్పి భీష్ముని సంహారానికి శస్త్రం పట్టిన దృశ్యం. సంజీవరాయ నగర్, ఆపరేషన్ సింధూర్ డెకరేషన్‌తో ఆకట్టుకున్న గాంధీనగర్ యూత్ కోలాటం నృత్యాలు చేస్తూ కోలాహలంగా వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.







జడ్చర్ల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని, బీఆర్ఎస్ నాయకులను సన్మానిస్తున్న సభ్యులు

మహబూబ్‌నగర్‌లో విశ్వహిందూ పరిషత్ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం





## మద్దూరులో ఉద్రిక్తత

### పోలీసుల లాఠీ చార్జి.. పలువురికి గాయాలు

**మద్దూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** మద్దూరులో శుక్రవారం నిర్వహించిన గణేశ్ నిమజ్జనంలో ఉద్రిక్తత చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. మద్దూరు పాత బస్టాండ్‌లోని 35అడుగుల గణపతిని తీసే వరకు పట్టణంలోని మిగతా గణపతులు నిమజ్జనానికి తరలించడానికి తాము ఒప్పుకోమని నిర్వాహకులు ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. దీంతో స్థానిక ఎస్సై వినాయక మండపం వద్దకు చేరుకొని ఎవరు గుమిగూడొద్దని మైకులో చెప్పారు. అయినా వినకుండా అలాగే భీష్మించి కూర్చుకున్నారు. దీంతో స్పెషల్ పోలీస్ బెటాలియన్‌ను పిలిపించి నిర్వాహకులు. ప్రజలను చెదరగొట్టారు. ఈఘటనలో కొందరికి గాయాలు కావడంతో స్థానిక దవాఖానకు తరలించారు. దీంతో స్థానికులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కొందరు మీడియా వారిపై కూడా పోలీసులు దాడి చేయడం గమనార్హం.



గాయపడ్డ వ్యక్తి



స్థానికులను చెదరగొడుతున్న పోలీసులు

# తీగలపల్లి రోడ్డుకు మోక్షమెప్పుడు?

■ గుంతలు పడి కుంటలను తలపిస్తున్న రోడ్డు

**నవాబుపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తీగలపల్లి నుండి లాక దర్గా మహబూబ్నగర్ నవాబుపేట ప్రధాన రహదారి వరకు గుంతల మయమైన రోడ్డుకు మోక్షం ఎప్పుడు కలుగుతుందో అని గ్రామస్తులు ప్రశ్నిస్తు న్నారు. రోడ్డుపై గ్రామాల వారు రాకపోకలు సాగించేందుకు ఇదే అనువైనది. రోడ్డు పూర్తిగా గుంతలు పడి చిన్నపాటి వర్షానికి కుంటలను తలపిస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా గ్రామస్తులు, నాయకులకు ప్రభుత్వా నికి మొరపెట్టుకున్న ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన లాభం లేకపోయిందని ప్రభుత్వాలపె ప్రజలు పెదవి నేర్చుకుంటున్నారు. ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పలు గ్రామాలలో బీటీ రోడ్లు సిసి రోడ్లు మంజూరు చేసి త్వరితగతిన రోడ్ల నిర్మాణం చేపట్టిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మా ఊరి రోడ్డును బీటీ రోడ్డుగా వేయించాలని బిటి రోడ్డు కాంగ్రెస్ ప్రభు త్వంలోనే మంజూరు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు గుంతల మయంగా రోడ్డు చిన్నపాటి వర్షానికి పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాటిలో నీరు నిలవడం తో వాహనదారులకు కాకర్లపాడు, తీగలపల్లి, సిద్ధోటం, ఉదండాపూర్ గ్రామస్తులకు మహబూబ్‌నగర్ వెళ్లేందుకు నరకప్రాయంగా అనిపిస్తుంది. చాలామంది వాహనాలపై జారిపడ్డ ఘటనలు ఎన్నో ఉన్నాయి. సుమారు 5 కిలో మీటరుకు పైగానే దూరం ఉన్నటువంటి తీగలపల్లి నుండి మహబూబ్‌నగర్‌కు వెళ్లే ఫతేపూర్ మైసమ్మ మార్గంలోని లాగ దర్గా వరకు రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వర్షాకాలం అయితే రైతులకు అటు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల గుంతలు మరింత పెద్దగా ఏర్పడ్డాయి. ఈ గుంతలలో నిలిచిన నీటిలో నుంచే వాహనాల రాకపోకలు సాగించాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఈ రోడ్డు మంజూరుపై పలుమార్లు నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే రోడ్డు వేస్తామని హామీ ఇచ్చారని తెలిసింది. ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి ప్రతి గ్రామంలో రోడ్లు బిటిరోడ్లు సిసి రోడ్లు డ్రైనేజీలు త్వరితగతిన పూర్తి చేస్తున్నారని అలాగే మా ఊర్లకు కూడా బీటీ రోడ్డు మంజూరు చేయాలని ప్రజలు వేడుకుంటు న్నారు. తాము ఎన్ని రోజులు ఈ గుంతల రోడ్డుపై నుంచి రాకపోకలు సాగించాలని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా వెంటనే మా గ్రామాలకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతున్నారు.





గుంతలమయమైన రోడ్డు

## రాజాబాయి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకోవడం హర్షణీయం

### హర్షం వ్యక్తం చేసిన సూరపూర్ గ్రామస్తులు

**లింగాల, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** మండలంలోని సూరపూర్ గ్రామానికి చెందిన రాజాబాయి కస్తూర్బా గాంధీ విద్యాలయం అచ్చంపేటలో హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తూ, శుక్రవారం జిల్లా ఉపాధ్యాయ అవార్డు పొందడం సూరపూర్ గ్రామస్తులు, సేవలాల్ బంజారా నాయకులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2007 నుండి బల్మూర్, అమ్రాబాద్, అచ్చంపేట వివిధ పాఠశాలల్లో పని చేస్తూ వెనుకబడిన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ గత 18 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచే యడంతో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట శాసన సభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ, కల్వకుర్తి శాసన సభ్యులు నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకూళ్ళ దామోదర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా విద్యాధికారి రమేష్ చేతులు మీదుగా జిల్లా ఉత్తమ అవార్డు అందుకోవడం హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అవార్డు లు అందుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. జిల్లా అవార్డు పొందుతున్న ఉపాధ్యా యులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కలెక్టర్, చేతుల మీదుగా జిల్లా ఉత్తమ అవార్డు అందుకుంటున్న రాజాబాయి

# 40వేల పట్టభద్రులు..

- ◆ ఫార్మసీ, ఇంటిగ్రేటెడ్ కెమెస్ట్రీలో 100ప్లేస్‌మెంట్లు
- ◆ రూ.15కోట్ల విలువైన పరిశోధనలు
- ◆ పాలమూరు విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు
- ◆ సీఎం రేవంత్‌రెడ్డికి వివరించిన పీయూ బృందం

**మహబూబ్‌నగర్ బ్యూరో,సెప్టెంబరు5, ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు విశ్వవిద్యాలయం అనేక విశేష విజ యాలను సాధించి, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యా విస్తరణ లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, న్యాక్ ద్వారా గుర్తింపు పొంది రాష్ట్రంలో ఏకైక యూనివర్సిటీ అని పీయూ విశిష్టతను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు.హైదరాబాద్‌లోని శిల్పారామంలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ప్రదానోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈసందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయం నుంచి ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన స్టాల్‌ను ముఖ్యమంత్రి వీక్షించారు. ప్రదర్శన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సీఎంకు పీయూ ప్రత్యేకత, ప్రాముఖ్యతను వివరించారు. విశ్వవిద్యాలయం పీఎం ఉషా పథకం కింద రూ.100 కోట్ల గ్రాంట్ అందుకుందని తెలి పారు. విశ్వవిద్యాలయంపరిధిలో అంతర్జాతీయ ప్రమాణాల సింథ టిక్అథ్లెటిక్ ట్రాక్, వన్యప్రాణులు, అరుదైన పక్షులు, జంతువులు, జీవవైవిధ్య రక్షణ కు ప్రత్యేక బయోడైవర్సిటీ జోన్‌ను ఏర్పాటు చేసింది. అదేవిధంగా హెర్బల్ గార్డెన్, సువాసన మొక్కల తోటలు కూడా ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు.సామాజిక బాధ్యత, మహిళా సాధికారత, పచ్చదనం రక్షణ వంటి రంగాల్లో విశేషంగా కృషి చేస్తూ,గ్రీన్ ఛాంపియన్ అవార్డు"ను అందుకుంది. క్రీడా రంగంలో విద్యార్థులు రాణిస్తూ, జి.మహేశ్వరి అఖిలభారత ఇంటర్ యూనివర్శిటీ అథ్లెటిక్ పోటీల్లో విజేత గా నిలిచింది.ఈ విశ్వవిద్యాలయం నుండి ఇప్పటి వరకు 40,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులు పట్టభద్రులుగాఅవతరించారు.ఫార్మసీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ కోర్సుల్లో 100 ప్లేస్‌మెంట్లు, అలాగే ..కొత్తగా స్థాపించిన ఇంజనీరింగ్ కళాశాలలో 100అడ్మిషన్లు సాధించ బడటం విశేషం. అదనంగా రూ.15 కోట్ల విలువైన పరిశోధనా ప్రాజెక్టులు జరుగుతున్నాయి.సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం,ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ, 2500 మందికి పైగా లబ్ధిదారులకు మేలు చేసింది. గిన్నీస్ వరల్డ్ రికార్డులో కూడా పాలమూరు విశ్వవిద్యాలయం స్థానం సంపాదించడం మరో గర్వ కారణమని పేర్కొన్నారు.ఈ విజయాలను తెలంగాణరాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ కేకేశవరావు, రాష్ట్రంలోని పలు విశ్వ విద్యాలయాల వైస్‌చాన్సిలర్లు, ప్రొఫెసర్లు,అధ్యాపకులకు వివరం గా తెలియజేశారు.ఈవివరాలను పాలమూరు విశ్వవిద్యా లయం ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. ఎస్.ఎన్. అర్జున్ కుమార్, డా. ఎన్. చంద్రకిరణ్, డైరెక్టర్ అకడమిక్ ఆడిట్ సెల్, ప్రత్యేకంగా ద్వారా వివరణాత్మకంగా అందించారు.కార్యక్రమంలో వైస్‌చాన్సిలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు, విశ్వవిద్యాలయ ప్రధానాధికారులుగా పాల్గొని సందర్శించినారు.



పీయూ ప్రదర్శనను తిలకిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

## నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు



సూచనలు చేస్తున్న ఎస్పీ జానకి, హాజరైన పోలీసులు, సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయి అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తుందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.ఎన్.రత్నం, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్,రూరల్ సీఐ గాంధీనాయక్, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, కృష్ణయ్య, నగేష్, రవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మిలాద్-ఉన్-నబీలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్



అమిస్తాపూర్‌లో మిలాద్-ఉన్-నబీ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్, సెప్టెంబర్5, ప్రభాతవార్త:** ముస్లింలు ఎంతో పవిత్రంగా జరిపే మిలాద్-ఉన్-నబీ పండుగ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే గవి నోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) శుక్రవారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో జరిగిన మిలాద్-ఉన్-నబీ పండుగ వేడుకల్లో పాల్గొని ముస్లింలకుశుభాకాంక్షలు తెలి పారు.ఎమ్మెల్యే వెంటపట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్ గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మమ్మతో పాటు నాయకులు రాజేష్‌కుమార్, పవన్‌కుమార్, ఆఫ్రోజ్, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, శివరాములు పాల్గొన్నారు.

## భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు

**నారాయణ పేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో బాంబ్ డిస్పోజల్ పోలీస్ బృందం డాగ్ స్క్వాడ్ పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. గణేష్ మండపాలు, ప్రార్థన మంది రాలు, నిమజ్జన స్థలాలు కొండ రెడ్డి పల్లి చెరువు ముఖ్య చౌరస్తాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా తనిఖీలు నిర్వహించారు. అదే విధంగా ఎక్కడైనా అనుమానాస్పద వస్తువులు బ్యాగులు లేదా వాహనాలు కనబడిన వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని డయల్ 100కి కాల్ చేయాలని ఎస్పీ సూచించారు. నవరాత్రి ఉత్సవాలు మిలాద్ ఉన్ నబి పండుగల సందర్భంలోశాంతిభద్రత కోసంముందస్తుతనిఖీలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా మతసామరస్యంతో పండుగ లు జరుపుకోవాలని ఆయన కోరారు.